క్లుప్తంగా

దివీస్ సేవలు అభినందనీయం



ఎంఈఓకు సైన్స్ ల్యాబ్ పరికరాలు అందజేస్తున్న దివీస్ ప్రతినిధులు

చౌటుప్పల్ : విద్యారంగ అభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి గురువారావు అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల దివీస్ పరిశ్రమ సమకూర్చిన సైన్స్ ల్యాబ్ పరికరాలను ఎంఈఓ గురువారావు శుక్రవారం దివీస్ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దివీస్ పరిశ్రమ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ ప్రతినిధులు ఎస్.సాయికృష్ణ, యస్.గోపి, ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్టోన్ క్రషర్‌లపై చర్య తీసుకోవాలని వినతి

బొమ్మలరామారం : స్టోన్‌క్రషర్‌లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, మౌనిక, జ్యోతి, జయమ్మ, లావణ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ : తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గంధమల్ల బాలయ్య, లక్ష్మారెడ్డి, జోగు అంజయ్య, గంధమల్ల మల్లమ్మ, గంధమల్ల మల్లమ్మ, బత్తిని రవి, కదిరేని స్వామి, మారగొని శ్రీనివాస్,ఐటిపాముల పుష్ప, కొండూరు సత్తయ్య పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలించొద్దు

మోత్కూరు : మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలించొద్దని ఇక్కడే కొనసాగించాలని కోరుతూ బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్ వసీమ్ సుల్తానాకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్‌రెడ్డి, తీగల శ్రీధర్, రాము, అన్నెపు సత్యనారాయణ, విజయ్‌రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

ఎస్‌సీఆర్ఎంయూ నాయకులను గెలిపించాలి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎస్‌సీఆర్ఎంయూ నాయకులు

రామన్నపేట : సౌత్ సెంట్రల్ రైల్వే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎస్‌సీఆర్ఎంయూ నాయకులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ యూనియన్ జోనల్‌సెక్రటరీ శంకర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం రామన్నపేట రైల్వేస్టేషన్ స్టేషన్‌లో రైల్వే ఉద్యోగులు, కార్మికులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు డివిజన్ సెక్రటరీ ఎన్‌వీఎస్ ప్రసాద్, డివిజన్ చైర్మెన్ మంజునాథ్, ఎడీఎస్ కోటేష్, నల్లగొండ బ్రాంచ్ సెక్రటరీ వెంకటేష్,చైర్మెన్ అయిలయ్య, కర్రె భిక్షపతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ : డీవైఎఫ్ఐ జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. నవంబర్ 10, 11 తేదీల్లో మండల కేంద్రంలోని శివశక్తి ఫంక్షన్ హాల్‌లో డీవైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలు రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవిడే సురేష్, ధ్యానబోయిన యాదగిరి, జరుగుమల్ల శ్రీకాంత్, మలుగ పాండు, షరీఫ్, యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చామల నియామకంతో చేనేత రంగానికి మేలు

రామన్నపేట : కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వశాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని నియమించడంతో చేనేత రంగానికి మేలు జరుగుతుందని పీసీసీ నాయకుడు కేఎల్‌బీటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పున్న రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అత్యధిక చేనేత కార్మికులు భువనగిరి పార్లమెంట్ పరిధిలోనే ఉన్నారని, చామల నియామకంతో చేనేత సమస్యలను నేరుగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చేనేత వస్త్రాలపై విధించిన జీఎస్టీని రద్దు చేయించుకోవడానికి మంచి అవకాశం లభించిందని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

మోత్కూరు : రైతులు పండించిన ధాన్యానికి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర దక్కుతుందని, ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నాగార్జున రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ కార్యదర్శి కె.ఉమామహేశ్వర్, సంఘం డైరెక్టర్లు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, తాళ్లపల్లి స్వామి, బండ పద్మ, మానిటరింగ్ ఆఫీసర్ శ్యామ్‌కుమార్, సీఈఓ వరలక్ష్మి, నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుండగోని రామచంద్రు గౌడ్, అవిశెట్టి అవిలుమల్లు, రాచకొండ బాలరాజు గౌడ్, బద్దం నాగార్జున్‌రెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, జినుకల కనకయ్య, కోమటి మత్స్యగిరి, అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ, కురుమిళ్ల ప్రమీల పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎస్.లింగోటం,మందోళ్లగూడెం, నేలపట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని తేమ లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి మోసపోవొద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి ముత్యాల నాగరాజు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య, సీఈఓ ఎరుకల రమేష్, డైరెక్టర్లు బోరెం నర్సిరెడ్డి, పబ్బతి వెంకటయ్య, దుర్క కృష్ణ,మాజీ ఎంపీటీసీ బూర్గు క్రిష్టారెడ్డి, చెన్నబోయిన వెంకటేష్,బత్తుల శంకర్,తడక పారిజాత మోహన్, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి,యాట యోగానందం,చెవేళ్లి శివకృష్ణ, చప్పిడి లక్ష్మారెడ్డి, బాతరాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్



చౌటుప్పల్‌రూరల్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దామోదర్‌రెడ్డి



యాదగిరిగుట్ట రూరల్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్



భూదాన్‌పోచంపల్లి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజిరెడ్డి

కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

బొమ్మలరామారం : ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.మండలంలో వరి కోతలు ప్రారంభమైనా ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించ లేదన్నారు. ఈ కార్యక్రమంలో పున్నమ్మ, యాదగిరి, ఎల్లయ్య, రాములు,భిక్షపతి,వెంకటేష్, రవి, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని మద్దివానిగూడెంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భువనగిరి మార్కెట్‌కమిటీ డైరెక్టర్ మద్ది అంజిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మద్ది చంద్రారెడ్డి, మద్ది సుదర్శన్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ సిబ్బంది ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య రెడ్డి అన్నారు. మండలంలోని మాసాయిపేట, దాతర్‌పల్లి, జంగంపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, డైరెక్టర్ ఎలేందర్ రెడ్డి, సత్యప్రకాష్, జహంగీర్, మల్లేషం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌ను అమలు చేయాలి

భువనగిరి రూరల్ : మహిళా న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు విశాఖ జడ్జిమెంట్‌లో సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌ను అన్ని కోర్టులు అమలు చేయాలని భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బబ్బూరి హరినాథ్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. అన్ని బార్ అసోసియేషన్‌లు మహిళా న్యాయవాదులకు ప్రత్యేక వసతులు కల్పించాలన్నారు. 2019తర్వాత బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణలో నమోదు చేసుకున్న మహిళా న్యాయవాదులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని, మెటర్నిటీ, వాసెక్టమీలకు కూడా హెల్త్‌కార్డులు వర్తింపజేయాలన్నారు. మహిళా న్యాయవాదులకు స్టైఫండ్ రూ.5వేలు ఇవ్వాలన్నారు. ఖమ్మంలో జరిగే మహిళా న్యాయవాదుల రాష్ట్ర మూడో సదస్సుకు జిల్లాలోని అన్ని కోర్టుల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సుకు హైకోర్టు జస్టిస్ పి.శ్రీసుధా హారవుతారని తెలిపారు. సమావేశంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కలకుంట్ల జయ, సహాయ కార్యదర్శి శివకిరణ్, యాదయ్య, సీనియర్ న్యాయవాది సురకంటి జంగారెడ్డి, బొడ్డు కిషన్, పిడుగు ఐలయ్య, కవిడె నరేష్, ఎం.చంద్రశేఖర్‌రెడ్డి పలువురు బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న భువనగిరి బార్ అసోసియేషన్ సభ్యులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్ డిపో ఏర్పాటు చేయాలి

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక పోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు ఫీజులు, దూరభారంతో ఉన్నత చదువులు చదువలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మాజీ సర్పంచ్‌లు రాంపాక నాగయ్య, చేతరాశి అంజయ్య, నాయకులు కురుమిళ్ల నగేష్, అర్ధ ప్రతాప్‌రెడ్డి, గనగాని నర్సింహ, కొంగరి మల్లేష్, పల్లె నర్సింహ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

భువనగిరి : పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళా శాల విద్యార్థులకు శుక్రవారం స్థానిక పోలీసులు సైబర్‌నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐలు కుమారస్వామి, లక్ష్మీనారాయణ, కళాశాల వైస్‌ప్రిన్సిపల్ మణిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం వాత్సల్య ఇనిస్టిట్యూట్ ని ఆఫ్ టెక్నాలజీ సంస్థలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో వాత్సల్య ఇనిస్టిట్యూషన్ సీఈఓ ప్రవీణ్, బాలేశ్వర్, పరమేశ్వర్, శ్రీవాగ్దేవి జూ నియర్‌కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే

మోత్కూరు : మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో సాధారణ పాలక వర్గం సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కుమారస్వామి, దబ్బెటి విజయ, మలిపెద్ది రజిత, కారుపోతుల శిరీష, ఎర్రవెల్లి యాదమ్మ, లెంకల సుజాత, కోఆప్షన్ సభ్యురాలు రజియాసుల్తానా తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామంలో ఆదివారం నిర్వహించనున్న మూసీ పరివాహక రైతుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మూసీ పునర్జీవ కార్యక్రమంపై మానాయికుంట, గురజాల బ్రిడ్జిపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా పార్టీ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, నాగార్జున్‌రెడ్డి, పన్నాల శ్రీనివాస్, జినుకల కనకయ్య, మెంట నగేష్, ఎం.డి.సమీర్, కారుపోతుల వెంకన్న, మందుల సురేష్ పాల్గొన్నారు.



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

సభాస్థలం పరిశీలన

అడ్డగూడూరు : మండలంలోని మానాయికుంట గ్రామంలో ఈనెల 27న నిర్వహించే మూసీ పునరుజ్జీవం సభాస్థలాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేల్ పరిశీలన చేశారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్యయాదవ్, వంగాల సత్యనారాయణ సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ చేడే చంద్రయ్య, పాశం సత్యనారాయణ, కొమ్ము సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జోజి, చిరంజీవి, పైళ్ల సోమిరెడ్డి, రామచంద్రు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు వేయాలి



మాట్లాడుతున్న గోద శ్రీరాములు

భువనగిరిటౌన్ : పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు వేయాలని, అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ, మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని ఉపయోగించుకుని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మాత్రమే ఏకపక్షంగా నియమించుకుటున్నట్లు తెలిపారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, మండల కార్యదర్శి మరిపెల్లి రాములు, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్, దాసరి లక్ష్మయ్య, రాఘవులు, బబ్బూరి అంజమ్మ, కౌన్సిల్ సభ్యులు కూరాకుల అబ్బులు, పట్టణ కార్యవర్గ సభ్యులు చింతల పెంటయ్య, కౌన్సిల్ సభ్యులు ఏదునూరి శంకర్ పాల్గొన్నారు.

పంటల పరిశీలన



పత్తిపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

భువనగిరి రూరల్ : మండలంలోని వీరవెల్లి, కూనూరు గ్రామాల్లో సాగుచేస్తున్న కంది, వరి, పత్తి పంటలను జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, విద్యార్థులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనీల్‌కుమార్, ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు శుభం, బాలరాజు రైతులతో మాట్లాడారు. పూత దశలో ఉన్న కందిని మారుకా మచ్చలపురుగు, లద్దె పురుగులు ఆకులను, పువ్వులను కలిపి గుళ్లుగా చేసి మొగ్గలను తింటూ నష్టం కలిగిస్తున్నాయని తెలిపారు. క్షేత్ర సందర్శనలో అభ్యుదయ రైతులు కంచి మల్లయ్య, వెంకటేశ్, యల్లారెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలి

భువనగిరి రూరల్ : మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ అధ్యక్షుడు బొల్లెపల్లి స్వామి అన్నారు. శుక్రవారం యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం మండల మహిళా జనరల్ బాడీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా గుంతకల్ అనిత, సభ్యురాలిగా బుజ్జమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పందెల బిక్షం, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వరయ్య, మండల కార్యదర్శి రెడ్డబోయిన ఐలయ్య, శంకర్, కోటేష్, శంకరయ్య, ఇంద్ర, అండాలు, లావణ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యయాత్రను విజయవంతం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి నుంచి చేపట్టిన ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.సమావేశంలో కౌన్సిలర్లు బోగ భానుమతి విష్ణు, బ్లాక్‌కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కుడికాల సృజన, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు కుక్క దానయ్య, మద్ది అంజిరెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, మెరుగు శశికళ, అంజమ్మ. కడవేరు వెంకటేశం,జోగు శ్రీనివాస్, కూరపాటి బాబు, నాగేశ్, కీర్తి సంజీవ, జయసూర్య, మహేశ్, శ్రీకాంత్, గుర్రం హేమలత పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్‌కు సన్మానం

భువనగిరి : భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా కానుకుంట్ల రేఖబాబురావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం ఆధ్వర్యంలో శుక్రవారం చైర్మన్‌తో పాటు డైరెక్టర్లను సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి నాగయ్య, మాజీ ఎంపీపీ వెంకటేశం, మాజీ మండల అధ్యక్షుడు ఎల్లంల జంగయ్య, నాయకులు బింగి భిక్షపతి, చుక్క స్వామి, శ్రీనివాస్, బొల్లేపల్లి అశోక్, మంగ ప్రవీణ్, ఏడుమేకల మహేష్, రవి, వెంకటేశం, ఆంజనేయులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

ఆత్మకూరు(ఎం) : మండలంలోని రహీంఖాన్ పేట, టి.రేపాక గ్రామాల్లో శుక్రవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు, మహాయజ్ఞం జిల్లా కన్వీనర్ మురళీధర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, నాయకులు బూడిద నరేందర్, ఏకాంబరం పాల్గొన్నారు.

ప్రాణాలు పోయినా.. భూములు ఇవ్వం

- అవార్డు ఎంక్వైరీని బహిష్కరించిన భూ నిర్వాసితులు

భువనగిరి : రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ కోసం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని గౌస్‌నగర్, కేసారం రెవెన్యూ గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులో ఏర్పాటు చేసిన అవార్డు ఎంక్వైరీ సమావేశాన్ని భూ నిర్వాసితులు బహిష్కరించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అవార్డు ఎంక్వైరీని ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వబోమని బాధితులు హెచ్చరించారు. గత రెండు సంవత్సరాల నుంచి అలైన్‌మెంట్ మార్పు కోసం పోరాటం చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాగా ఒక్కరు కూడా అవార్డు ఎంక్వైరీకి హాజరు కాకపోవడంతో ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కుర్చీలు, అధికారుల కోసం ఏర్పాటు చేసిన బెంచీలు ఖాళీగా ఉండిపోయాయి. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు, బాధితులు తంగళ్లపల్లి రవికుమార్,అవిశెట్టి పాండు యాదవ్, సంజీవరెడ్డి, మాద్దూరి యాదిరెడ్డి,గౌస్‌నగర్, కేసారం గ్రామ రైతులు పాల్గొన్నారు.



భువనగిరి ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న భూ నిర్వాసితులు

బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలి

చౌటుప్పల్ : చౌటుప్పల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రీజినల్ రింగ్‌రోడ్డు 3జీ నోటిఫికేషన్ విచారణను శుక్రవారం భూనిర్వాసితులు బహిష్కరించారు. నిర్వాసితులంతా తమ కుటుంబసభ్యులతో కలిసి వచ్చి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోధర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు గుజ్జుల సురేందర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ భూ నిర్వాసితులకు భూమికి భూమి ఇవ్వాలని, లేనిపక్షంలో ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధర ప్రకారంగా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొందరి స్వార్థం కోసం అలైన్‌మెంట్‌ను మార్చడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింతల ప్రభాకర్‌రెడ్డి, దబ్బటి రాములు, సందగళ్ల మల్లేష్, బోరెం ప్రకాష్‌రెడ్డి, చింతల సుధాకర్‌రెడ్డి, ఎంఎస్‌గౌడ్, జాల శ్రీశైలం, జాల వెంకటేశం, జంగయ్య, మైసయ్య, పెద్దజంగయ్య, నర్సింహ్మ, బొమ్మిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, పబ్బు శివ, సంజీవరెడ్డి, ఎం.యాదయ్య, మార్గం మల్లయ్య, నర్సింహ, పోలోజు శ్రీనివాస్‌చారి, వేణు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న భూ నిర్వాసితులు

సిమెంట్ పరిశ్రమ రద్దయ్యే వరకు పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న పర్యావరణ పరిరక్షణ వేదిక సభ్యులు

రామన్నపేట : రామన్నపేటలో అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదన రద్దయ్యే వరకు పర్యావరణ పరిరక్షణ వేదిక పోరాడుతుందని వేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కో కన్వీనర్ ఎండీ రెహాన్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన ఫలితంగా మండల ప్రజలు పెద్దఎత్తున ప్రజాభిప్రాయ సేకరణకు తరలివచ్చి ముక్తకంఠంతో కంపెనీ ఏర్పాటును వ్యతిరేకించారన్నారు. సమావేశంలో వివిధపార్టీల నాయకులు నకిరేకంటి మొగులయ్య, జినుకల ప్రభాకర్, తాటిపాముల శివక్రిష్ణ, ఊట్కూరి నర్సింహ, పల్లపు దుర్గయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, గోదాసు పృద్వీరాజ్, ఎండీ జమీరొద్దిన్, అక్రం, నకిరేకంటి నరేందర్, వనం అంజయ్య, గురుకు శివ, కొమ్ము శేఖర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి పూజలు



లడ్డూ ప్రసాదం అందజేస్తున్న ఈఓ భాస్కర్‌రావు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి సబితారెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు సంప్రదాయంగా స్వాగతం పలికారు. గర్భాలయంలోని స్వయంభూ, ప్రతిష్ఠా అలంకారమూర్తులను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీస్వామి వారిని దర్శించుకున్న కోమటిరెడ్డి సబితారెడ్డికి ఆచార్యులు వేద ఆశీర్వచనం చేయగా.. ఈఓ భాస్కర్‌రావు లడ్డూ ప్రసాదం అందజేశారు.

ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని జూలూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పాంకుంట్ల బస్వయ్య, మాజీ సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్ రావు, యాదగిరి, సంజీవ, సాయికృష్ణ, బాలకృష్ణ, పరమేశ్, అనిల్, దాసరి అజయ్, పాల్గొన్నారు.

గుండాల : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జ్ గోపాల్‌దాస్ యాదగిరి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గూడెపు వెంకటయ్య, ఆవుల వెంకన్న, సోమనర్సయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఆలేరురూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదరి కనకయ్య, పరుశరాములు, రవి, స్వామి, కిష్టయ్య, లక్ష్మి, అంజనేయులు, ఉప్పలయ్య, భిక్షపతి, సరళ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సదర్ సమ్మేళనానికి తరలిరావాలి

వలిగొండ : హైదరాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 27న నిర్వహించనున్న యాదవ సదర్ సమ్మేళనానికి యాదవులు తరలిరావాలని యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో సదర్ ఉత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ డైరెక్టర్ దేశబోయిన సూర్యనారాయణ, వెంకటేష్, కొత్త రామచేంద్రు, కుందారపు కొమురయ్య, జహంగీర్ యాదవ్, జక్కల మత్స్యగిరి, నరసింహ, అంజయ్య పాల్గొన్నారు.

గోదావరి జలాలు అందించాలి

రాజాపేట : రాజపేట మండలానికి గోదావరి జలాలు అందించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మాజీ జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, మదర్‌డెయిరీ డైరెక్టర్ చింతలపురి వెంకట్‌రాంరెడ్డిలు అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాళేశ్వరం 15కెనాల్ ప్రాజెక్టు ద్వారా రాజాపేట మండాలనికి వచ్చే కాల్వను సందర్శించారు. కార్యక్రమంలో మండల మాజీ సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, పీఏసీస్ వైస్ చైర్మన్ కాకల్లా ఉపేందర్, మాజీ సర్పంచ్‌లు గుంటి కృష్ణ, రామిండ్ల నరేందర్, ఎర్రగొకుల జశ్వంత్, బూర్గు నర్సిరెడ్డి పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో భూముల పరిశీలన

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లిలో గల 152 సర్వే నంబర్‌లో గల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని ఆ గ్రామానికి చెందిన రాజకీయ, కుల సంఘాల నాయకులు ఇటీవల ఆందోళన చేపట్టిన నేపథ్యంలో శుక్రవారం తహసీల్దార్ దేశ్యా క్షేత్ర స్థాయిలో ఆ భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గతంలో భూమి వివరాలు, ఇప్పుడు జరుగుతున్న క్రయ విక్రయాలపై ఆరా తీశారు. సర్వే నివేదిక తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

నిబంధన సడలించాలని వినతి

రామన్నపేట : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని తూర్పార పట్టాలనే నిబంధనను సడలించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా రైతుసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ సి.లాల్‌బహదూర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గన్నెబోయిన విజయభాస్కర్, బల్గూరి అంజయ్య, గాదె నరేందర్, అంబటి సురేందర్‌రెడ్డి, నాగటి ఉపేందర్, నర్సింహ, ఏళ్ల అనుగ్రహారెడ్డి, వలమల్ల రమేష్, ఎర్ర రవిందర్, నర్సింహ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల నుంచి విద్యార్థి పరార్

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాలలో చదువుతున్న 6వ తరగతి విద్యార్థి వర్థం యశ్వంత్ శుక్రవారం పాఠశాల నుంచి పారిపోయాడు. పాఠశాల ప్రిన్సిపల్ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. విద్యార్థికి హాస్టల్‌లో ఉండడం ఇష్టం లేక పాఠశాల నుంచి వెళ్లిపోయాడని తెలిపారు. యశ్వంత్‌ది సర్వేల్ గ్రామ పరిధిలోని ఎర్రగుంట అవాసం కాగా సాయంత్రం తన ఇంటికి చేరుకున్నట్లు సమాచారం.

అవినీతి నిర్మూలనపై అవగాహన

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీ భారత్ ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో నిఘా జాగృతి ద్వారా అవినీతి నిర్మూలనపై గ్రామస్తులకు శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భారత్ ఎలక్ట్రానిక్స్ సీఈఓ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లతరాజేష్‌బాబు, ఎంపీఓ మజీద్, కృష్ణవేణి గోపాల్, కడెం చంద్రశేఖర్, ముత్యాలు, సంజీవరెడ్డి, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

చౌటుప్పల్ : ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలానికి చెందిన ప్రైవేటు ల్యాబ్ టెక్నీషియన్స్ శుక్రవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రమేష్, నేరెళ్ల హనుమంతు, చిరంజీవి, సంతోష్‌కుమార్, దేవరకొండ జగదీశ్ చారి, కరుణాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.